జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ



సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 01 సెప్టెంబర్ 2026 పేజీలు:10



## ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన


- బాధితులకు న్యాయం చేయాలి..

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి):**

ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో



### ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి,ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన,444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో సిద్ధం చేసిన 120 ఇళ్లను భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించి,లబ్ధిదారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాల్లోకి ఎమ్మెల్యే గృహప్రవేశం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

మిగతా 2 లో



# సొంత పార్టీలో ఉండి కిరికిరి చేస్తే సహించేది లేదు

- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- 70 ఏళ్ల రైతుల గోస తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: ఎమ్మెల్యే మందుల సామెల్
- తొమ్మిది మండలాల ఈ అధ్యక్షు లే కొనసాగుతారు
- కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్

02

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## - సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ 31(ప్రజాజ్యోతి)**

భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో,గ్రామ పెద్దలు భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ యంగ్ డైనమిక్ లీడర్ ఎడ్ల వెంకట్ రెడ్డి,నిరంతరం పర్యవేక్షణలో మంజూరైన,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనీల్ కుమార్ రెడ్డి,చేతుల మీదుగా భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదా రులకు అందజే శారు.

మిగతా 2 లో



# ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి



గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో,పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరిమితం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు.ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు.

### ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశాం.1600 ఇళ్లని పూర్తి చేసాం..

కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నాం.ప్రజల సమస్యలు మాకు తెలుసు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటాం.సాగునీరు,తాగునీటి కాలువల పనులను పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తాం.రూ.1,500 కోట్లతో భువనగిరి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.పార్టీ ఏదైనా పర్వాలేదు.. ప్రజలందరూ మాకు సమానమే.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం.గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు."ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడమే మా లక్ష్యం. పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు" అని ఎమ్మెల్యే కుంభంస్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

---

# సొంత పార్టీలో ఉండి కిరికిరి చేస్తే సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి

**తుంగతుర్తి,(జాజిరెడ్డిగూడెం), ఆగస్టు 31,(ప్రజా జ్యోతి):**

సొంత పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా కిరికిరి చేస్తే సహించేది లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హెచ్చరించారు. సోమవారం అర్వపల్లి మండల కేంద్రంలో గుడిపల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రమజీవుల పార్టీ అని, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. సుమారు 70 ఏళ్లుగా నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ వారికి భూ హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సుమారు 2000 మంది రైతులకు పట్టాలి పిచ్చి హక్కు దారులను చేయడంతో నా జన్మ ధన్యమైందని అన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో ఇసుక దందాలు

గత పదేళ్లలో బీఆర్ఎస్ నాయకులు ఇసుక దందాలు, భూ దందాలు చేశారని ఎమ్మెల్యే సామేల్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తోందన్నారు.

### రూ.18.50 కోట్లతో అభివృద్ధి పనులు

తుంగతుర్తి నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాల కాలంలో రూ.18.50 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బాధ్యత నాదే

ఈ ప్రాంతంలో త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే బాధ్యత తనదేనని సామేల్ హామీ ఇచ్చారు. అర్వపల్లి లో ఉన్న దేవాదాయ భూముల సమస్యపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



### పెండింగ్ రోడ్లను పూర్తి చేస్తాం

నియోజకవర్గంలో ఎక్కడెక్కడ రోడ్లు పెండింగ్ లో ఉన్నాయో గుర్తించి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో మాట్లాడి వాటిని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

### త్వరలో 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో లో నిర్మాణం పూర్తి కావస్తున్న 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే సామెల్ వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### తొమ్మిది మండలాల అధ్యక్షు లే కొనసాగుతారు

నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వచ్చే ఎన్నికల వరకు కొనసాగుతారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మండల అధ్యక్షులు నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వాటి ప్రయోజనాలను వివరించాలన్నారు.

### పిచ్చి పిచ్చి లెక్కలు నా దగ్గర పని చేయవు

పార్టీలో క్రమశిక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. "పిచ్చి పిచ్చి లెక్కలు నా దగ్గర పని చేయవన్నారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది" అని స్పష్టం చేశారు.

### ప్రజల రుణం అభివృద్ధితో తీర్చుకుంటా

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ తో తనను గెలిపించిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల రుణాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధిలో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన

మొదటిపేజీ తరువాయి

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో సుమారు 34 మంది బాధితుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు తదితర ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరంగా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, కేసుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు.ప్రజలు నమ్మకంతో పోలీసులను ఆశ్రయిస్తున్నందున, ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం అందించాలి అని ఎస్పీ పేర్కొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్ ) ద్వారా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి అనేది వరంలాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా యూత్ఐ కాన్,ఎండీ అబ్దుల్ సమి కౌన్సిలర్ తహేర బబ్లు గ్రామస్తులు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు,దొంకేన సత్యనారాయణ49000పిన్నం వెంకటేష్ 60000 నకిరేకంటి సుధాకర్ – 34500, పిన్నం అఖిల జమ్మయ్య 18500అన్నెపు గాయత్రి, 60000,ఎరుకలి లక్ష్మి 60000 చెక్కులను అందజేశారు..

# భూసేకరణపై ప్రజావాణిలో పిర్యాదు

## - భూమి ఒకరిది..నష్టపరిహారం మరొక్కరికి

**చింతపల్లి ఆగస్టు 31(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని నసర్లపల్లి గ్రామంలో జరిగిన భూసేకరణలో అక్రమాలు జరిగినట్లు ఆ గ్రామ ప్రజలు ప్రజావాణిలో పిర్యాదు చేశారు. సర్వే నంబర్ 287లో ప్రభుత్వం 42 ఎకరాల 39 గుంటల భూమిని గాుదీజ ప్రాజెక్టులో భాగంగా పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపునకు గురయ్యే గుడితండా,కారోబర్ తండా,హరియ తండా,పత్యతండాల భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడం కోసం జనవరి నెలలో అధికారులు భూసేకరణ ప్రక్రియ చేపట్టారు.ఈ సేకరణలో పహాని రికార్డుల్లో లేనటువంటి కొంతమంది రైతులకు నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. రికార్డులో లేని భూమి ఆన్లైన్ రికార్డుల్లోకి వచ్చిన భూమికి నష్టపరిహారం ఏవిందగా చెల్లిస్తారని అందరిలో మెదులుతున్న అనుమానం.జన్యువునుగా 34 ఎకరాల 39 గుంటలు ఉంటే నాట్ క్లియర్ తో కలిపి 42.25 గుంటలకు అవార్డు రావడంతో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దాదాపు 7 ఎకరాల 26 గుంటలు రికార్డుల్లో లేని భూమిక అవార్డు రావడం చర్చనీయాంశంగా మారింది.అంటే 2 కోట్ల 6 లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దళారులకు కట్టబెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.






ఇదిలా ఉంటె నసర్లపల్లి గ్రామానికి చెందిన నల్ల కాశయ్య పేరు మీద ఎకరం భూమి ఉంటే నష్టపరిహారం 27లక్షల చెక్కు మాత్రం వేరే వ్యక్తికి రావడంతో రెవెన్యూ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బాధితుడు నల్ల కాశయ్య కూడా ప్రజావాణిలో పిర్యాదు చేయడం విశేషం.ఈ భూసేకరణపై పూర్తి విచారణ చేపట్టి రీసర్వే చేసి అక్రమ పట్టాలను తొలగించి దళారులకు సహకయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోడిదాల శ్రీను,బర్ల యాదయ్య సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశారు.

---

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**మునగాల ఆగస్టు31 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో. ఖమ్మం పట్టణానికి చెందిన బిలీప్ హాస్పిటల్. అధినేత్రి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీమతి మేడెంపూడి రమాజ్యోతి పుట్టినరోజు సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన కంచుకొమ్ముల శంకర్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాథలకు. మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా. శంకర్ మాట్లాడుతూ. రమా జ్యోతి. గారు. వైద్య రంగంతో పాటు పారిశ్రామిక రంగంలో. ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని. అదేవిధంగా సామాజిక సేవారంగంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని. ఒక మహిళగా. వివిధ రంగాలలో. తనదైన శైలిలో. తన వంతు పేదలకు అండగా నిలవడం సంతోషంగా ఉందని. అలాగే వారి పుట్టినరోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## బహుజన వీరుడు, "పండగ సాయన్న" విగ్రహ ప్రతిష్ఠాపనకు అనువైన స్థలం కేటాయించాలి..

### - తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ

### జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్

**నల్గొండ ఆగస్టు 31, (ప్రజా జ్యోతి):**

నిరుపేదల రక్షణ కోసం, అన్యాయాలపై పోరాడి బహు జనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడుతెలంగాణ రాబిన్ హుడ్ అయినటువంటి పండగ సాయన్న ముదిరాజ్, జయంతి మరియు వర్ధంతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి జీవో ఎంఎస్ నెంబర్ 84/ పి ఎస్ సి ఎం 2026 ప్రకటించడాన్ని యావత్ తెలంగాణ ముదిరాజ్ సమాజం హర్షిస్తుంది అందులో భాగంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నుండి హైదరాబాద్ బైపాస్ మరియు నల్గొండ బస్టాండ్ నుండి క్లాక్ టవర్ వరకు ఈ యొక్క మహనీయుని విగ్రహాన్ని స్థాపించడానికి స్థలం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా పక్షాన కలెక్టర్ ను కోరడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ అనువైన స్థలం సూచించేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ ముదిరాజ్, చెన మోని రాములు ముదిరాజ్, దుడ్డు కృష్ణమూర్తి ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, కొరివి శంకర్ ముదిరాజ్, దోటి శ్రీను ముదిరాజ్ , బైరగోని శంకర్ ముదిరాజ్, పిట్టల నాగన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# రాఖీ పండుగ పేరుతో ఆర్టీసీ దోపిడీని అరికట్టాలి బీఆర్ఎస్పీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ

**దేవరకొండ, ఆగస్టు 31, (ప్రజా జ్యోతి) :**

రాఖీ పండుగను ఆసరాగా చేసుకుని తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులపై అదనపు భారం మోపుతూ దోపిడీకి పాల్పడుతోందని బీఆర్ఎస్పీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ తీవ్రంగా ఆరోపించారు. పండుగ ముగిసి రెండు రోజులు గడుస్తున్నా 'స్పెషల్ బస్'ల పేరుతో అధిక ఛార్జీలు వసూలు చేయడం దారుణమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నుంచి దేవరకొండకు సాధారణ బస్సు ఛార్జీ రూ. 150 ఉండగా, రాఖీ పండుగ సందర్భంగా 'స్పెషల్ బస్' పేరుతో దానిని రూ. 220కు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో ప్రజల అవసరాలను, ఇబ్బందులను ఆసరాగా చేసుకుని ఆర్టీసీ ఈ రకమైన దోపిడీకి తెరలేపడం సరికాదన్నారు. ఒకవైపు పేద ప్రజలకు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు ఇలా స్పెషల్ బస్సుల పేరుతో సామాన్యులపై అదనపు ఆర్థిక భారం మోపుతూ ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తోందని విమర్శించారు. వెంటనే స్పందించి ఈ అధిక ఛార్జీల వసూళ్లను నిలిపివేయాలని, ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తూ సాధారణ ఛార్జీలనే వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని మరియు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రయాణికుల పక్షాన బీఆర్ఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# డబల్ బెడ్ రూం లు అందించిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే

## - పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్

## - మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**భువనగిరి,ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి)**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో,ఇళ్లు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పించాలనే సంకల్పంతో అప్పటి ముఖ్య మంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావునేతృత్వంలో ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు,భువనగిరి పట్టణం లోని సింగన్న గూడెం కాలనీ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించింది,అప్పటి భువనగిరి,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారం తో భువనగిరి,పట్టణంలో 444 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారు,ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం లబ్ధిదారులకు ఇండ్లను అందజేసి గృహ ప్రవేశం చేయించడం జరిగింది గత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారం తో డబల్ బెడ్ రూం లు వచ్చిన సందర్భంగా కెసిఆర్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల,చిత్రపటాలకు పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించ చడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐటీఐలో 3 వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు

## - ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు

**హుజూర్ నగర్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ ప్రభుత్వ ఐటీఐ ఏటీసీలో వివిధ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆగస్టు 29, 2026 నుంచి సెప్టెంబర్ 5, 2026 వరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా ఒఒఒ.ఉ్ట.వశ్రీఖఅస్త్రుఖఅఖ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని అభ్యర్థులు నేరుగా సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఖాళీ సీట్ల లభ్యత, మెరిట్ ఆధారంగా అదే రోజు అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ ఎస్ సి మెమో, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు 3, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను అభ్యర్థులు తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు ప్రభుత్వ ఐటీఐ హుజూర్‌నగర్‌కు హాజరై అడ్మిషన్లు పొందాలని కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:82475 06920, 84990 84414, 8247443682, 91602 84139.






# విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి

**వలిగొండ(ఆగస్టు 31) ప్రజాజ్యోతి న్యూస్:**



విద్యుదాఘాతకంతో కాడెద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం కంచనపల్లి గ్రామానికి చెందిన రైతు కొలిచెల్మి జగన్ కు చెందిన కోడె మేత మేసుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతకంతో మృతి చెందింది. ప్రమాద స్థలంలో విద్యుత్ శాఖ అధికారులు, పశువైద్యశాఖ అధికారులు కోడెకు రైతుల సమక్షంలో పంచనామా నిర్వహించి ఖననం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కోడె సుమారు 1 లక్ష రూపాయల వరకు ఉంటుందని, కోడె మృతితో ఉపాధి కోల్పోయిన రైతు కుంటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం అదుకోవాలని గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, రైతులు కొమిరెల్లి బాల్రెడ్డి, జక్క రాజేందర్రెడ్డి, చిట్యాల లింగస్వామి, రావి ప్రభాకర్రెడ్డి, జక్క సుధర్మారెడ్డి, పన్నాల రామరాజు సంతోష్ రెడ్డి, రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# మద్యం తాగొద్దాన్నందుకు... ప్రాణం తీసుకుంది...!

## - పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**మిర్యాలగూడ, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**

పిల్లలు చిన్నోళ్లు... మద్యం తాగితే బతుకు ఆగం అయితది.. ఇళ్లు, వళ్ళు గుల్ల అయితదని భర్త మందలించడంతో.. మనస్థాపానికి గురైన భార్య,భర్త బయటికి వెళ్లగానే పురుగుల మందు సేవించి,చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని దుర్గా నగర్ లో వెలుగు చూసింది. ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు కాలనీ కి చెందిన కొమెర సైదమ్మ (39), కొమెర గణేష్ లు దంపతులు. ఆదివారం సాయంత్రం మద్యం తాగుతున్న విషయంలో భార్యను గణేష్ మందలించి బయటికి వెళ్ళాడు. మనస్తాపం చెందిన సైదమ్మ పురుగుల మందు సేవించింది. గమనించిన మామ కొమెర పరమేష్, కుమారుడు సాయి తేజ లు ఆమెను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికితరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె అర్ధరాత్రి మృతి చెందింది. ఈ సంఘటనపై మృతురాలి తల్లి పిట్టల జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటనకు గల పూర్తి కారణాలు, ఇతర అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ ఎం లక్ష్మయ్య తెలిపారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - హాలియాలో వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**హాలియా,ఆగస్టు31(ప్రజా జ్యోతి)**

పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ప్రస్తుత కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య





అతిథులుగా హాజరైన రాజా రమేష్ యాదవ్,కుందూరు వెంకటరెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని, ప్రతి పేదవాడికి సొంత నివాస సదుపాయం కల్పించి ధీమా ఇవ్వడమే ప్రభుత్వ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, నూతన గృహాల్లో సుఖసంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు,దేపావత్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు,కొమ్మనబోయిన చంద్రశేఖర్,ఎండి.బాబుద్దీన్, పొనగంటి సాగరాచారి,సాయి చారి,షేక్ గౌస్,గద్దె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి

**మునగాల ఆగస్టు31 (ప్రజాజ్యోతి):**

గ్రామీణ ప్రజలు తమ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని గ్రామ సర్పంచ్ సుంకర పిచ్చయ్య సూచించారు. విజయరాఘవా పురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) సందర్భంగా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పౌరుల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం, వివక్షకు వ్యతిరేకంగా చట్టపరమైన రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, జీపీఓ అనంతయ్య, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి జావీద్, బీసీ హాస్టల్ హెచ్డబ్ల్యూఓ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డికి సన్మానం

**వలిగొండ(ఆగస్టు 31)ప్రజాజ్యోతి న్యూస్:**

వలిగొండ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ని పులిగిల్ల గ్రామానికి చెందిన చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి, బిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత బండారు సత్తిరెడ్డి లు సోమవారం రోజున వలిగొండ పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎస్ఐ ముందుంటారని ఆకాంక్షించారు. నూతన ఎస్ఐ నాయకత్వంలో వలిగొండ మండలం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజా సేవలో వారి సేవలు అభినందనీయమని కొనియాడారు.



# హిందీ బోధనలో నూతన పద్ధతులు అలవర్చుకోవాలి

## - విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి:

## - ఎంఈఓ వనం సత్యనారాయణ

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రజాజ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడిగూడెం, మునగాల మండ లాలయూపీ లెవెల్ హిందీ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వనం సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ హిందీ బోధించే ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాల్లో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ, తరగతి గదిలో నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని అన్నారు. విద్యార్థుల్లో హిందీపై ఆసక్తి పెంచి, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.సమావేశానికి ఆర్పీలుగా మౌలానా శ్రీనివాస్, గురుస్వామి, రంజాన్ బేగం వ్యవహరించారు. నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు, సీఆర్పీలు గురుస్వామి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసపూరిత హామీలపై..!

## - సెప్టెంబర్ 1 నుంచి 8వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

## - 3న,మిర్యాలగూడ లో చేపట్టే నిరసన కు కేటీఆర్ హాజరు

## - మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి





**మిర్యాలగూడ, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ మోసపూరిత హామీలపై సెప్టెంబర్ 1 నుండి 8వ తారీకు వరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు ,కంచర్ల భూపాల్ రెడ్డి ,తిప్పన విజయసింహ రెడ్డి ల తో కలిసి విలేకరుల సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందనివిమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 8వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ నిర్ణయించిందన్నారు. సెప్టెంబర్ 3న,మిర్యాలగూడ లో చేపట్టే రైతుసదస్సులలో భాగంగా ఆ కార్యక్రమా నికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ హాజరుఅవు తారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో దీ=ూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టులు, నీటి తరలింపు పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మౌనంగా ఉంటుందన్నారు. ఢిల్లీ లాబీయింగ్, రాజకీయ ప్రయోజనాల కోసమే, సీఎం రేవంత్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు నోరు మెదపటం లేదన్నారు. నాగార్జునసాగర్ నీటిని సమర్థవంతంగా వినియోగించుకోలేక, తెలంగాణ రైతాంగం నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొడుతుందన్నారు. రైతుల హక్కులు, కృష్ణా జలాల పరిరక్షణ కోసం, బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిరసన చేపట్టి ప్రభుత్వంలో కదలిక తెస్తామన్నారు.స్థల పరిశీలన :- 3న,కేటీఆర్ రాక సందర్భంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమం సభా ప్రాంగణాన్ని మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ధనావత్ బాలాజీ నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్, అమరావతి సైదులు, పాశం నరసింహ రెడ్డి,కొత్త మర్రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేట్టేకుంట రేషన్ డీలర్ పై చర్యలు చేపట్టాలంటూ ఆర్డివో కు పిర్యాదు

**మిర్యాలగూడ, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**



బియ్యం పక్కదారి పట్టిస్తూ అడ్డంగా దొరికిన తేట్టేకుంట రేషన్ డీలర్ పై అధికారులు చర్యలు తీసుకోక పోవడంపై పూర్తి విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటే సోమవారం మంగళ దుబ్బ తండాకు చెందిన గిరిజన సంఘం నాయకుడు ధీరవత్ శ్రీను నాయక్ ఆర్ డి ఓ ఎస్. రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కూడా ఉన్న డీలర్ ఆలంపల్లి చామంతి సన్నబియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, గ్రామస్తులు గుర్తించి, పట్టుకున్న బియ్యాన్ని అధికారులకు అప్పగించారని, అయినప్పటికీ చర్యలు చేపట్టడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు ఓటు వేయలేదని, రేషన్ బియ్యం ఇవ్వనంటూ కొంతమంది లబ్ధిదారులపై సదురు డీలరు దురుసుగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. ఈ వ్యవహారాలన్నిటిపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలంటూ డిమాండ్ చేశారు. స్పందించిన ఆర్డీవో పూర్తి విచారణ జరిపి నివేదిక అందించాలంటూ సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఆరోపణలు వాస్తవం అయితే తగు చర్యలు తీసుకుంటానని ఆర్డివో హామీ ఇచ్చినట్లు శ్రీను నాయక్ తెలిపారు.



# ఎస్జిఎఫ్ క్రీడా పోటీలకు సర్వం సిద్ధం

## - ఎంఈఓ శ్రీనివాస్

**చింతలపాలెం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**

చింతలపాలెం మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలను సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన మండల స్థాయి ఎస్జిఎఫ్ సమావేశంలో పోటీల నిర్వహణపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సెప్టెంబర్ 2, 3న అండర్ - 14, అండర్ - 17 విభాగాల్లో బాల బాలికలకు కబడ్డీ, ఖో - ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని పాఠశాలల విద్యార్థులు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని నారపరాజు శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మండలంలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొని పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.

# ప్రతి రైతూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

## - నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం.. పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం:

## - తహసీల్దార్ లావూరి మంగ.

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రజాజ్యోతి:**





మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని నడిగూడెం మండల తహసీల్దార్ లావూరి మంగ పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గత ఆరు దశాబ్దాలుగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంతో భూసారం దెబ్బతిన్నదన్నారు. భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమన్నారు. ప్రతి రైతు తన భూమిలో కనీసం అర ఎకరం లేదా ఒక మడిలోనైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. వ్యవసాయ భూమి లేని వారు ఇళ్లలో ఖాళీ స్థలాల్లో కూరగాయలు సాగు చేసుకోవాలని కోరారు. భూసారం పెంపొందించేందుకు పశువుల పెంట, జీవామృతం, ఘనజీవామృతం, పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలని, చీడపీడల నివారణకు అందుబాటులో ఉన్న సహజ ద్రావణాలతో పంటలను రక్షించుకోవాలని సూచించారు. మనతోపాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్న సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి)ను తహసీల్దార్ అభినందించారు. ఎంపీడీవో లావూరి మల్సూర్, సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిరి ఫౌండేషన్ గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న రైతు చైతన్య కార్యక్రమాలను అభినందించారు. అనంతరం సామాజిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. "ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత", "నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం.. పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం", "సేవ్ సాయిల్" వంటి నినాదాలతో ర్యాలీ సాగింది. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం చేస్తామని, భూమి లేని వారు ఇళ్లలో కూరగాయలు పెంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోలి మల్సూర్, అధికారులు లావణ్య, రెమిడాల దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, ఆదర్శ రైతు కన్నెబోయిన రామారావు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు హైమావతి, భాగ్యలక్ష్మి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి), విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

## - ఆసరా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ

**చిట్యాల, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలంలోని వట్టిమర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ ఉపాధ్యాయ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలని, ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి కృష్ణ నల్గొండ జిల్లా కలెక్టర్ వి.చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ లేకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, చదువు తీవ్రంగా దెబ్బతింటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని హరికృష్ణ తెలిపారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.



# నాలుగు దశాబ్దాల విద్యాసేవకు ఘన వీడ్కోలు!

## - వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు.

**నడిగూడెం, ఆగస్టు 31, ప్రజా జ్యోతి:**

నాలుగు దశాబ్దాల పాటు విద్యారంగంలో అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావుకు రత్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయురాలు జి.శారద అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ వనం సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యారంగానికి ప్రమీల వెంకట్రావు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యాబోధనతో పాటు పాఠశాల అభివృద్ధి, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో ఆమె చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిని ఉద్యోగంగా కాక సేవగా భావించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు ప్రధానోపాధ్యాయురాలు జి.శారద మాట్లాడుతూ.. ప్రమీల వెంకట్రావు క్రమశిక్షణ, అంకితభావం, విద్యార్థుల పట్ల ఆప్యాయత, సేవా దృక్పథం తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమన్నారు. వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ వందలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల వెంకట్రావును శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆమె ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాట్ల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ఈదమ్మ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి.పద్మావతి, సీఆర్‌పీ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటాచారి, మాజీ సర్పంచ్ పసుపులేటి బాబు, మిరియాల శ్రీను, హెచ్ఎం పుల్లయ్య, ఉపాధ్యాయురాలు మొలుగూరి కరుణ, గ్రామ పెద్దలు కాసాని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన సన్మానం..

## - 36 ఏళ్ల సేవలు అభినందనీయం..
## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ఆగస్టు 31,(ప్రజా జ్యోతి):**



జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన ఎన్. యాదయ్య (ఎస్సై), ఎండీ. లియాఖత్ అలీ (ఏఆర్ఎస్సై), డి. వెంకటేశ్వర్లు రెడ్డి, బి. మోహన్ రావు (హెడ్ కానిస్టేబుల్స్)లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సుమారు 36 ఏళ్లపాటు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు వారు అందించిన సేవలు ఎంతో విలువైనవని, విధి నిర్వహణలో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత అభినందనీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, సంతోషంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు వారు అందించిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పొలంలో నెమలి.. అధికారులకు అప్పగింత

**గరిడేపల్లి,ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక రైతు మామిడి వీరమల్లు కౌలు చేస్తున్న పొలంలో గాయాలతో ఎగరలేక నడుచుకుంటూ వస్తున్న జాతీయ పక్షి నెమలి కనిపించింది.నెమలిని గుర్తించిన రైతు వీరమల్లు దానికి ఎలాంటి హాని కలగకుండా రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.దీంతో బీట్ ఆఫీసర్ సైదులు అక్కడికి చేరుకుని నెమలిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. నెమలిని రక్షించి అధికారులకు అప్పగించిన రైతు వీరమల్లును స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా వన్యప్రాణులు, పక్షులు గ్రామాల్లోకి వస్తే వాటిని ఇబ్బంది పెట్టకుండా అటవీశాఖ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుకుమార్,గోపి,శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం

## - ఎంపీడీఓ విజయ

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం మూడు వినతిపత్రాలు అందగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని స్వీకరించి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ విజయ హామీ ఇచ్చారు.అందిన వినతిపత్రాల్లో ఎంపీడీఓ కార్యాలయానికి ఒకటి, తహసీల్దార్ కార్యాలయానికి రెండు అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సునంద రైస్ మిల్లుకు అనుమతి ఇవ్వొద్దు

## - రీ-ఓపెన్ చేస్తే
## ప్రజా ఉద్యమం తప్పదు

**గరిడేపల్లి,ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లిలోని సునంద రైస్ మిల్లుకు రీ-ఓపెనింగ్ అనుమతి ఇవ్వొద్దని గ్రామ ప్రజలు, ఎమ్మార్పీఎస్,ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. మిల్లును బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి పూర్తిగా తొలగించాలని,సివిల్ సప్లై శాఖకు సంబంధించిన సిఎంఆర్ బియ్యం,నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తక్షణమే స్పందించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు.రీ- ఓపెనింగ్‌కు అనుమతి ఇస్తే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పిట్ట వెంకటేష్,మాచర్ల కనకయ్య,పిట్ట అశోక్,దూర వినోద్,పిట్ట నాగార్జున,ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజు, కుర్రి వెంకన్న, పిట్ట నరసయ్య, అమరారపు మహేష్, అమరారపు రవి తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ లో ఖలీల్ సహా పలువురు చేరిక

**మిర్యాలగూడ,ఆగస్టు 31, (ప్రజాజ్యోతి ):**



పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన ఖలీల్ తన అనుచరులు, మద్దతు దారులతో కలిసి సోమవారం బారాస నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాద రంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బారాస పార్టీ సిద్ధాంతాలు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు రాబోయే ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం బారాస ఎమ్మెల్యే అభ్యర్థిగా భాస్కర రావు విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్ తదితరులున్నారు.

# పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం

**పెన్ పహాడ్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న కొనియాడారు.మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సింగం సునీత లింగరాజు సోమవారం పాఠశాల ఆవరణను సుందరీకరించేందుకు ముందుకొచ్చారు. ఆవరణలోని వేప చెట్ల మధ్య భాగంలో జాతీయ జెండా రంగులు వేయించడానికి ఆమె రెండువెయ్యిల నగదును ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా మామిడి వెంకన్న మాట్లాడుతూ.. దోసపహాడ్ గ్రామంలో అనేక మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం గర్వకారణమన్నారు. గ్రామంలోని యువకులు, ఉద్యోగస్తులు, దాతలు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.సహాయం అందించిన సింగం సునీత లింగయ్య కుటుంబానికి పాఠశాల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. కళ్యాణి, ఎ. విజయకుమారి, వై. వెంకన్న, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# సంజీవరెడ్డికి ఎర్ర సావిత్రి, యాదగిరి నివాళి

## - పార్థివదేహానికి పూలమాల..

## కుటుంబ సభ్యులను పరామర్శ

**నాగారం ఆగస్టు 31 ప్రజా జ్యోతి.**

తుంగతుర్తి డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ పానగంటి నరసింహారెడ్డి మామ ముదిరెడ్డి సంజీవరెడ్డి బుధవారం మృతి చెందారు.సంజీవరెడ్డి పార్థివదేహానికి ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి,యాదగిరి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి గ్రామశాఖ అధ్యక్షుడు రామ్‌రెడ్డి,ఉప సర్పంచ్ భాను ప్రకాష్ యాదవ్, లక్ష్మీకాంత్,బత్తుల కరుణాకర్,సత్తయ్య,,రవి,అవిలయ్య, జనార్ధన్, గిరి ప్రసాద్,నాతి మధు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

# నరేందర్ సేవలు ఆదర్శం ఎంఈఓ ప్రశంస

**పెన్ పహాడ్ ఆగస్టు 31(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులు బోల్లేదు నరేందర్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా జరిగింది.ఈ వేడుకకు మండల విద్యాధికారి (ఎంఈఓ) నకిరేకంటి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పదవీ విరమణ పొందిన నరేందర్ దంపతులను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ..నరేందర్ తన సుదీర్ఘ సర్వీసులో విద్యా రంగానికి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, సింగారెడ్డిపాలెం పాఠశాల విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ఆయన అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత తోటి ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వ సేవ నుంచి విరమణ పొందిన నరేందర్ తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒగ్గు కిరణ్, ఉప సర్పంచ్ మహేష్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎర్రం శెట్టి రవీందర్, కే.అంజయ్య, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంధ్యాల వినోద్, జిల్లా నాయకులు అల్లాడి సత్యనారాయణ, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమర్, జిల్లా నాయకులు ఆనంద్ భాస్కర్, గణిత, ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**మిర్యాలగూడ, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాపూజీ నగర్ లో సోమవారం ఓ ఇంటిలో చట్టవిరుద్ధంగా బెట్టింగులు పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద 7,100రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ వి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. బాపూజీ నగర్ కు చెందిన సకినాల ప్రదీప్ ఇంటిలో అతనితోపాటు బొంత సతీష్, మాదాని ఆకాష్,కుంచం సైదులు, పండగ చైతన్య, జోగునూరు నరేష్ , తురక వెంకటేష్ లు డబ్బులు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో సిఐ ఎం. నాగభూషణరావు ఆదేశాల మేరకు సిబ్బందితో దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నగదు స్వాధీనం చేసుకున్నామని, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. ఎవరైనా అనధికారికంగా పేకాట బెట్టింగ్లకు పాల్పడితే అక్కడే చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# కాలువ వాగులో జారిపడి వ్యక్తి మృతి

**నిడమనూరు, ఆగష్టు 31(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల పరిధిలోని కాలువ వాగులో ప్రమాదవశాత్తు జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. వేంపాడు గ్రామానికి చెందిన కంసాని దుర్గయ్య (59), భార్య అంజమ్మతో కలిసి 3వ నంబర్ కాలువ వాగు వద్ద గొర్రెలను మేపుతుండగా ప్రమాదవశాత్తు కాలువ వాగులో జారిపడి నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి కుమారుడు కంసాని అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిడమనూరు ఎస్ ఐ డి విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

# గుర్తుతెలియని మాత్రలు మింగి మహిళ మృతి

**నిడమనూరు ,ఆగష్టు 31(ప్రజాజ్యోతి):**




మండల కేంద్రానికి చెందిన వరికుప్పల సుజాత (37) గుర్తుతెలియని మాత్రలు మింగిన చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కేట్పల్లీ మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల సుజాత (37) భర్త కృష్ణ కూలీగా పనిచేస్తుంది. గత కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఆమె జీవితంపై విరక్తి చెంది ఈనెల 28న ఉదయం నిడమనూరు గ్రామంలో గుర్తుతెలియని మాత్రలు మింగింది. అనంతరం విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ 30న రాత్రి 9.12 గంటలకు మృతి చెందింది. మృతురాలి తండ్రి గోగుల లింగయ్య లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిడమనూరు ఎస్ఐ డి విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అల్లాడి సత్యనారాయణకు - గౌరవ డాక్టరేట్

**పెన్ పహాడ్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

సంఘ సేవ కార్యక్రమాలు సోషల్ సర్వీస్ లో, సమాజసేవలో అల్లాడి సత్యనారాయణ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ను బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత భవన్లో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి




అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గూడెపుకుంట తండా ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తానుచేస్తున్న వృత్తికి న్యాయం చేస్తూ సంఘసేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, సోషల్ సర్వీస్ లో సమాజానికి సేవ చేస్తున్నందుకు సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకిత భావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెల్లడించారు. అనంతరం డాక్టరేట్ అవార్డు గ్రహీతకు పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, మండల విద్యాధికారి నకరేకంటి రవి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు కందుకూరి శివ శంకర్,రాపర్తి వీరేష్, దండుగుల ఎల్లయ్య,మేకల రాజశేఖర్, గోదేశి దయాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, ఎర్రంశెట్టి రవీందర్,జిల్లా మాజీ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య పెన్ పహాడ్ పి ఆర్ టి యు టి యస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంధ్యాల వినోద్ , పెన్ పహాడ్ మండల కార్యవర్గ సభ్యులు,జిల్లా లోని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల భాద్యులు,జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘంఅధ్యక్షులు బెల్లంకొండ రామూర్తి గౌడ్,ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్,గోపగాని గిరి, గోపగాని సుధాకర్,గుణగంటి సురేందర్, తండ అంజయ్య, సూర్యాపేట గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు, సోదర సంఘాల భాద్యులు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్, డిటిఎఫ్ ఉపాధ్యక్షులు గరుడ ఆనంద భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ఆత్మీయులు స్నేహితులు తదితరులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపినారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం: నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

**నిడమనూరు, ఆగష్టు 31(ప్రజాజ్యోతి):**

అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి







ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం నిడమనూరు మండలం గుంటికగూడెం గ్రామ పంచాయతీలో నిర్మించిన గోపవరపు వెంకటరమయ్య ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గృహాన్ని మండల యువ నాయకులు యడవల్లి వల్లభ్ రెడ్డి,నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గుంటీకగూడెం సర్పంచ్ గుడిగోపురం సుగుణ లోహిత్ రెడ్డి , మాజీ సర్పంచ్ కొండా శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు తరి నర్సింహా , సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి , వార్డు మెంబర్ కురుపాటి మహేష్ , ఎం. నాగరాజు , ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.